www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు

**వరికి ప్రత్యామ్నాయ పంటలు పై రైతులు శ్రద్ధ పెట్టాలి**

**సమీకృత వ్యవసాయ సాగు పద్ధతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జూన్ 18 (వార్తా వేదిక సూర్య ):** ఆయిల్ పామ్ సాగు చేయటం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారంజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చివ్వెంల మండలము బి.చందుపట్ల గ్రామం లో గల మార్కాల వెంకట రెడ్డి ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు వివరాలను, వారి క్షేత్రం లొ ఆయిల్ పామ్ తో పాటు మామిడి, కొబ్బరి, అన్నీ రకాల పండ్లు, నాటు కోళ్ళు మరియు గొర్రెల లను సమీకృత పద్ధతిలో సాగు విధానం గురించి రైతు నుండి కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాలిసిన యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. జిల్లా లో ఆయిల్ పామ్ గెలల కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకై అంధిస్తున్న ప్రోత్సాహకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ పామ్ ను సాగు చేయవలసిందిగా జిల్లా రైతులకు కలెక్టర్ సూచించారు.సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగు చేసిన ఆయిల్ పామ్ పంట చేతికి వస్తుండడం అలాగే గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంటోందని ఇన్నాళ్లు ఎప్పుడో నాలుగేళ్ళకి వచ్చే పంట కోసం ఇప్పటినుండే కష్టపడి సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్ పామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని దీంతో జిల్లాలో సాగు పెరుగుతున్నదని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందని ఆయిల్ పామ్ పథకంలో పెట్టిన టార్గెట్ లో ఇప్పటి వరకు సుమారు 400 ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండడంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగుకు..

మిగతా2లో...



## జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

**నల్లగొండ , జూన్ 18 (వార్తా వేదిక సూర్య ) :** జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతువుల పై క్రూరత్వ నివారణ" జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీచేయాలని, జంతువులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని ,ఒకవేళ ఎవరైనా ప్రవర్తిస్తే రాజ్యాంగ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల సంతతిని తగ్గించేందుకు ఆడ కుక్కలకు టీకాలు వేయాలని, జంతువులకు కావాల్సిన ఆహారం ,మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, గోశాల నిర్వాహకులు జంతువుల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని, పక్షులకు తాగునీటి ని ఏర్పాటు చేయాలని, వాటి ఆవాసాలైన వృక్షాలను ఎట్టి పరిస్థితులలో నరకవద్దని, అలాగే పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు ఇప్పించాలని, వీది కుక్కలను చంపకూడదని ,ఇతర ప్రాంతాలకు తరలించాలని, జంతు హింస చట్టరీత్యా నేరమని చెప్పారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ.. జంతు సంరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారు

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నల్లగొండ , జూన్ 18 (వార్తా వేదిక సూర్య )**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో..

మిగతా2లో...

## భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ, జూన్ 18( వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు, పెండ్లిపాకల ఓపెన్ కెనాల్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు..

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నరు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు, అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క ప్రాజెక్టుకు ఇటుక పేర్చింది లేదు, ఒక్క కొత్త పథకం అమలు చేసింది లేదని మండిపడ్డారు, రేవంత్ రెడ్డి కుర్చీ ఎక్కిన రోజు నుండి ఏడాదిన్నరలోనే ఏకంగా రూ. 1,79,941 కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ సర్కార్ అని ఆరోపించారు, రైతుబంధు అంటే మొట్టమొదటగా గుర్తొచ్చేది కేసీఆర్ గారే, మేనిఫెస్టోలో పెట్టకుండా రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందనీ తెలిపారు, నాట్లకు నాట్లకు మధ్య రైతుకు పెట్టుబడి సాయం అందించిన రైతుబంధు కేసీఆర్ గారిదని, ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్న రైతు ద్రోహి రేవంత్ రెడ్డి విమర్శించారు, ఇప్పటి వరకు కాంగ్రెస్ సర్కార్ రైతులకు బాకీ పడ్డ మొత్తం రూ.28,400 కోట్లనీ తెలిపారు, 4 ఎకరాల రైతుకు లక్ష బాకీ పడ్డ కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు.

**కేసీఆర్ పై కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ సర్కార్ కుట్ర**

కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు నేలలో జలసిరులు పారించిన నాయకుడు కేసీఆర్ , ఉమ్మడి పాలకుల చేతుల్లో ఏడారైన తెలంగాణ నేల కోసం, తెచ్చుకున్న తెలంగాణలో ఎటైనా నీళ్లు పారాలన్న తండ్లాటకు సజీవ సాక్ష్యం కాళేశ్వరం అని అన్నారు, కాళేశ్వరంతో రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ గారిపై కుట్ర లు చేసింది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత మహత్తరమైనదో, తెలంగాణ ఎట్లా సస్యశ్యామలమైనదో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రజాక్షేత్రంలోని విశిష్ట వ్యక్తులు పలుమార్లు కీర్తించాయని ఆయన గుర్తు చేశారు, కాళేశ్వరం వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని, దానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదని ఘోష్ కమిషన్ ముందు నాటి ఆర్థిక మంత్రి, ఇప్పటి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారన్నారు, హరీశ్‌రావు సాధికారికంగా, గణాంక సహితంగా, డాక్యుమెంట్ యుతంగా కమిషన్ ముందు ఉంచారని ఆయన తెలిపారు..

**కాంగ్రెస్ సర్కార్ ను నిలదీస్తున్నందుకే కేటీఆర్ పై అక్రమ కేసులు**

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో నిలదీస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు విచారణలు బనాయిస్తున్నారని అన్నారు, దొంగ పెట్టుబడులతో కాంగ్రెస్ దొంగల ఘరానా మోసాలకు పాల్పడుతుందని, ఊరు పేరు లేని కంపెనీలతో కోట్లలో పెట్టుబడులు అంటూ సెల్ఫ్ డబ్బా అని విమర్శించారు, నాడు కేసీఆర్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేటీఆర్ ది, ఫార్ములా ఈ రేస్ దేశంలో తొలిసారి హైదరాబాద్‌లో నిర్వహించి తెలంగాణ ఖ్యాతిని, హైదరాబాద్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలు చాటిచెప్పాయని తెలిపారు, ఎలక్ట్రిక్ వాహన కంపెనీలు తెలంగాణ వైపు చూశాయి. రూ.760 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ పోటీల్లో కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, అకౌంట్ నుంచి అకౌంట్‌కు బదిలీ అయిన డబ్బుల్లోనూ అక్రమాలు జరిగాయంటూ బురద చల్లుతున్నదనీ, ప్రొసీజరల్ లోపమే తప్ప అవినీతి ఏమీ లేదని కాంగ్రెస్ మంత్రులే చెప్తున్నారు. అయినా అవినీతి నిరోధకశాఖను విచారణకు దింపిందని అన్నారు, తప్పుడు కేసులే రేవంత్ రెడ్డి ఫార్ములా అని ఇప్పటికే కేటీఆర్ గారిపై 14, హరీశ్ రావు పై 7, కాళేశ్వరం కమిషన్‌తో వేధింపులకు గురి చేస్తుందని అన్నారు, అందాల పోటీలతో తెలంగాణ పరువు అభాసుపాలయిన నో ఎంక్వైరీ, నో కేస్, అందాల పోటీలతో పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయంటూ రేవంత్ సర్కార్ ఊదరగొట్టిందనీ పాలన పక్కనబెట్టి మరీ సీఎం, మంత్రులు అందాల భామల చుట్టూ తిరిగారు, మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదనీ పైగా తనను వేధింపులకు గురిచేశారంటూ మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ తీవ్ర ఆరోపణలు చేయడంతో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువుపోయిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి 'చీఫ్' మినిస్టర్ లాగానే వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు, ఫోన్ ట్యాపింగ్ పేరిట పీసీసీ అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలకు కేటీఆర్ నిన్ననే నోటీసులు పంపారు, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతకానితనాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు, ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేటీఆర్ పై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటనీ, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను పూర్తిగా గాలికొదిలేసి ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదనీ, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదనీ ఆయన హెచ్చరించారు, స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు తప్ప, ఈ లొట్టపీసు కేసుతో ఒరిగేదేమీ లేదనీ, రాష్ట్రాన్ని నడిపించే సత్తా, సామర్థ్యం లేకపోవడంతోనే ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కుట్రలతో కాలం వెల్లదీసే ప్రయత్నం చేస్తున్నారనీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, నార్కట్ పల్లి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, రామన్నపేట వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వద్దే సైదిరెడ్డి, నాయకులు కొండ సైదులు, దుబ్బాక శ్రీధర్, సత్యనారాయణ, వంటల చేతన్ కుమార్, పక్కీరు సత్తిరెడ్డి, నడింపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షితులవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటోందని దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి, పత్తి పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉందని దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్ పామ్ గణనీయంగా పెరుగుతోందని ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని నాటిన నాలుగో యేడు నుంచి పంట చేతికి వస్తుందని మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని కలెక్టర్ అన్నారు.మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవచ్చని నాలుగోయేడు నుంచి పంట ఎకరాకు కనీసం 810 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు.

ఆయిల్ పామ్ కు ప్రోత్సాహం..

వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు.నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి ఫలితంగా ఆదాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తున్నదని దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్రంలో 202021 నుంచి ఆయిల్ పామ్ మిషన్ కొనసాగుతోందని అన్నారు. రైతులకు రాయితీలు ఇచ్చి సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం చేయటం జరుగుతుందని మార్కెట్ లో రూ.193 నుంచి రూ.200 ఉండే ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తోందని అలాగే డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని ఒక ఎకరానికి మొత్తం రాయితీగా రూ. 50,918/ ప్రభుత్వం అందిస్తున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన శివారులో తూము వెంకన్న, తూము సత్యనారాయణ 14 ఎకరాల విస్తీర్ణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగు చేయగా మొదటి కోతను 13.06.2025 న కోశారని పంటను తుంగతుర్తి మండల కేంద్రంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతు నేరుగా విక్రయించారని మొదటి కోత లోనే పది టన్నులు దిగిబడి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం టన్ను ధర 18 వేల 748 రూపాయలు ఉండగా పది టన్నులకు గాను ఆ రైతుకు లక్ష 87 వేల రూపాయలు రావడంతో ఆనంద పడుతున్నారని అధికారులు కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారిణి స్వాతి, మండల ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , పతంజలి కంపెనీ ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం


(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఏ కే బి ఆర్ ప్రాజెక్టు, ఏ ఎం ఆర్ ఎస్ ఎల్ బి సి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గుడిపల్లి మండలంలోని చిల కమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏ కే బి ఆర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన 12మందికి గాను 68లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పిఏ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన రైతులు ఏ ఎం ఆర్ ఎస్ ఎల్ బి సి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పిఏ పల్లి, గుడిపల్లి మండలం సస్యశ్యామలం అవుతాయని తెలిపారు.రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని,10 సంవత్సరాలు ఏ కె బి ఆర్ ప్రాజెక్టు, ఎస్ ఎల్ బి సి కెనాల్ భూనిర్వాసితుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు పని పట్టుకుని మాపైన బురద జల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు వాళ్ళ మాటలపై అప్రమత్తంగా ఉండాలని,నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, మీ ప్రతి కష్టం ముందు నేను నిలబడి ఉంటానని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను నేరుగా కలవవచ్చని







ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. చిలకమర్రి,బాలాజీ నగర్ గ్రామానికి చెందిన 57 కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,పరిహారం అందని వారు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదనీ మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి, ఈ ఈ డివిజన్ 5 కేతావత్ నెహ్రూ నాయక్, ఏ కే బి ఆర్ డివిజన్ 4 డి ఈ నాగయ్య, రమేష్, ఏ ఈ లు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, భూ నిర్వాసితులకు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దోస్త్ రిజిస్ట్రేషన్ కి చివరి తేదీ జూన్ 19

**రామన్నపేట జూన్ 18 (వార్తా వేదిక సూర్య ) ::** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సర అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 19, 2025 అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం తెలిపారు. ఇటీవల ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు, ఇప్పటికీ డిగ్రీ అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకోని వారు, దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ జూన్ 19 2025 అని తెలిపారు. డిగ్రీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బీఏ, బీకాం కంప్యూటర్స్ బీఎస్సీ ఎంపీసీ, బి.జెడ్.సి తో పాటు డెయిరీ సైన్స్ లో ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. కళాశాలలో డిజిటల్ క్లాస్ రూములు, విశాలమైన లైబ్రరీ, జిమ్, ఎన్.సి.సి, విశాలమైన ఆటస్థలం మొదలైన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల హెల్ప్ లైన్ సెంటర్లో ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయం

### ప్రధాని మోడీ 11 ఏళ్ళ పాలనపై అమృతకాలం వికసిత భారత్ సంకల్ప సభ

**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ తెలిపారు. బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ కైరంకొండ అశోక్ ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పద్మ వంశీ ఫంక్షన్ హాల్ లో అమృతకాలం వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయ్యి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించడం జరిగిందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఎన్నో సంస్కరణలను, ఎన్నో పథకాలను దేశ ప్రజలకు అందిస్తూ వాటిలో ముఖ్యంగా నారీ శక్తికి కొత్త ఉత్తేజం అనే పథకం ద్వారా నారీ శక్తి వందన్ అదినీ యం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ మొదటిసారిగా జాతీయ రక్షణ అకాడమీలో మహిళల చేరిక, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా 3.9 కోట్లకు పైగా గర్భిణీలకు 18,593 కోట్ల ఆర్థిక సాయం అందించారన్నారు. పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన మాట్లాడుతూ ముస్లిం మహిళలకు న్యాయం కోసం





త్రిపుల్ తలాక్ రద్దు, అందరికీ అందుబాటులో ఆరోగ్యం ఉండాలని ఆకాంక్షతో ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజెన్లతో సహా 55 కోట్లకు పైగా ప్రజలకు వార్షికంగా ఐదు లక్షల ఉచిత వైద్యం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 తో ప్రపంచ స్థాయికి చేరిన భారత విద్యా వ్యవస్థ, ప్రధానమంత్రి శ్రీ యోజన ద్వారా 14,500 పాఠశాలల ఆధునీకరణ చేశారన్నారు. మాజీ సర్పంచ్ లు కాయితి రమేష్, బాతరాజు సత్యం మాట్లాడుతూ రైతు సంక్షేమం పేరిట వరి, గోధుమలకు క్వింటాలుకు 2,369 రూపాయలు, 2425 రూపాయలు కనీస మద్దతు ధర ప్రకటించారని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలె చిరంజీవి, మునగాల తిరుపతిరెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, రమణగోని దీపిక , ఈడ్డుల ఐలయ్య, తడక సురేఖ గోశిక నీరజ, శాగ చంద్రశేఖర్ రెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, కడారి ఐలయ్య, గుండెబోయిన వేణు, వనం ధనంజయ, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, గోషిక పురుషోత్తం, పబ్బతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే

# ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూన్ 18 ( వార్తా వేదిక సూర్య ):**
దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండలం కొలముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫాం పంపిణీ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదే అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలలో సరైన వసతుల్లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అని అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అన్ని హంగులతో నూతన భవనాలను నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, డి ఈ శైలజ, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఏ ఈ లస్కర్, ప్రిన్సిపాల్ సరళ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,ఆయా మండలాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### భవనాలకు అనుమతులు లేని

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి



**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని కంచరకుంట్ల కాలనీ లో గల నారాయణ స్కూల్, 13వ వార్డ్ లో గల అంబిటాస్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ భవనాలకు మునిసిపాలిటీ పరినిషన్ లేకపోయినప్పటికీ పాఠశాలలను నడిపిస్తున్న దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి బిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గంగాదేవి శివ, నోముల సుకుమార్ రెడ్డి, మహ్మద్ అలీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** కాంగ్రెస్ రాజ్యంలో పేద ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి హాజీ మున్సిపల్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన దోర్నాల అంజమ్మ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కలలు సహకారం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ దండు అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుకంటి బాలకృష్ణారెడ్డి మలిగే సాయి పాలకూర సందీప్ పాల్గొన్నారు.

# యూపీఎస్‌ను హై స్కూల్‌గా మార్చాలని ఎమ్మెల్యేకు వినతి

### డీఈఓ కు లెటర్ రాసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బంగారిగడ్డలో ఉన్న మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను విద్యార్థుల సౌకర్యార్థం హైస్కూల్ గా మార్చి 9వ, 10వ తరగతులు కూడా అదే పాఠశాలలో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హన్ను ఆధ్వర్యంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ నయిమ్ సౌదాగర్ తో పాటు పేరెంట్స్ బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. బంగారిగడ్డ యుపిఎస్ పాఠశాలలో సుమారు 350 నుండి 400 మంది పిల్లలు ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్నారని, 9వ తరగతి చదవాలంటే చౌటుప్పల్ పట్టణంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ వెళ్లాల్సి ఉంటుందని, హైస్కూల్ కు వెళ్లడం కోసం మధ్యలో ఉన్న నేషనల్ హైవే రోడ్డును దాటి వెళ్లాల్సిన ఉంటుందని, ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితిలో నేషనల్ హైవే రోడ్డును దాటి వెళ్లాలంటే పెద్దవారికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని, పెరిగిన ట్రాఫిక్, వాహనాల వేగం వల్ల రోడ్డు దాటడం ప్రమాదకరంగా మారడంతో పిల్లలను రోడ్డుదాటించి హైస్కూల్ కు పంపడానికి భయపడి చదువులను మాన్పించడం జరుగుతుంది. తంగడపల్లి హై స్కూల్ కు వెళ్లాలంటే దూరంగా ఉండడంతో రోడ్డు మీద నడిచి వెళ్లడం గాని, ఆటోలో వెళ్లడం గాని ,సైకిల్ మీద వెళ్లడం గాని వెళ్ళి రావాల్సి ఉంటుంది, బంగారుగడ్డ యుపిఎస్ స్కూల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మంచి తరగతి గదులు, వాష్ రూంమ్స్, మంచి నీటి సౌకర్యం, మంచి ఆటస్థలం, మంచి బోధనా సిబ్బంది కలిగి ఉన్నందున స్కూల్ లో 9వ,10వ తరగతి చదివేందుకు అనుమతి ఇప్పించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కోరారు. వారు తక్షణమే స్పందించి 9వ, 10వ తరగతులను ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభించేందుకు కావాల్సిన కార్యాచరణను వెంటనే అమలు చేయాలని యాదాద్రి భువనగిరి డిఈఓ కు లెటర్ రాసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ వార్డ్ మెంబర్ షేక్ జానీ బాబు, జెడ్పిహెచ్ఎస్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల యేసు యాదవ్, ఎండి వహీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 20 లోగా రైతు భరోసా కోసం

# కొత్త రైతులు దరఖాస్తు చేసుకోవాలి

### రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ

### మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు

**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** రైతు భరోసా పథకం కోసం ఈనెల 5వ తేదీ లోగా కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వానాకాలం 2025 రైతు భరోసా పథకం అమల్లో భాగంగా కొత్త పట్టాదారు పాసు పుస్తకం పొందిన పట్టాదారులు తమ పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ లను తక్షణమే తమ తమ గ్రామాల ఏఈఓ లకు అందజేయాలన్నారు. చౌటుప్పల్ మండలంలోని 9 క్లస్టర్ల కింద 19769 రైతులు ఉండగా బుధవారం సాయంత్రం 4 గంటల వరకు 10090 మంది రైతులు 7,28,45,052 రూపాయలు రైతు భరోసా పొందారని తెలిపారు. చౌటుప్పల్ క్లస్టర్ 2,960 రైతులకు గాను 1,326 మంది రైతులకు 89,44,984 రూపాయలు, దేవాలమ్మ నగరం క్లస్టర్ కింద 3,597 రైతులకు గాను 1,429 రైతులకు 83,48,756 రూపాయలు, లింగోజిగూడెం 1,876 రైతులకు గాను 1,154 రైతులకు 84,98,718 రూపాయలు, పంతంగి క్లస్టర్ 2,039 రైతులకు గాను 1,248 రైతులకు, 1,00,18,060 రూపాయలు, జై కేసారం క్లస్టర్ 2,972 రైతులకు గాను 1,969 రైతులకు 1,57,41,702 రూపాయలు, చిన్న కొండూరు క్లస్టర్ 2,971రైతులకు గాను 1,598 రైతులకు 1,27,46,973 రూపాయలు, ఎల్లగిరి క్లస్టర్ 2,012 రైతులకు గాను 873 రైతులకు 50,14,846 రూపాయలు, మల్కాపూర్ క్లస్టర్ 1,742 రైతులకు గాను 494 రైతులకు 35,44,063 రూపాయలు రైతుల ఖాతాలో జమ అయిందని ఏవో నాగరాజు తెలిపారు. అలాగే కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుబుక్ రైతులు మొత్తం 338 రైతులకు గాను ఇప్పటి వరకు 183 రైతులు నమోదు చేసుకున్నారని, ఇంకా మిగిలిన 155 మంది రైతులు ఈనెల 20వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని నాగరాజు కోరారు.

# నల్గొండలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



నల్గొండ, జూన్ 18 ( వార్తా వేదిక సూర్య): ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల ప్రాముఖ్యతను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో, యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు, నల్గొండ ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ (ఎస్పీ కార్యాలయం నుండి బైపాస్ వరకు) మార్గంలో ఉన్న 13 ఆహార వ్యాపార స్థావరాలపై టీ పొడి మరియు పాల నాణ్యత ప్రమాణాల నిర్ధారణ పరీక్షల ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ స్టాల్స్, కాఫీ షాపులు వంటి ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించారు. డ్రైవ్‌లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ (ఎఫ్ ఎస్ డబ్ల్యు) మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించి తక్షణ పరీక్షలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో రాఘవేంద్ర భవన్, ప్రసాద్ ఉడిపి హోటల్, నందిని కిచెన్, రాజస్థాన్ టీ స్టాల్, చార్మినార్ కేఫ్, బెల్లం టీ, టీ టైమ్, అఫీజ్ పాన్ షాప్, జాగరి అడ్డా సహా పలువురు రోడ్డు పక్కన ఉన్న చిన్న చిన్న టీ స్టాళ్లను పరిశీలించారు. వాటిలో నుండి సేకరించిన టీ పొడి మరియు పాల నమూనాలను మొబైల్ ల్యాబ్‌లోనే వెంటనే పరీక్షించారు.

**తనిఖీల్లో గుర్తించబడిన అంశాలు:**

టీ పొడర్‌కు ఫిల్టర్ పేపర్ స్పాట్ టెస్ట్ నిర్వహించగా, కొన్ని నమూనాల్లో ఆహార పరిరక్షణ ప్రమాణాల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని వ్యాపారస్థుల సమక్షంలో ధ్వంసం చేశారు. దీనిపై సంబంధిత వ్యాపారస్థులను విచారించగా అవగాహనా లోపంతో వాడుతున్నట్లు గుర్తించి, వారికీ నోటీసులు జారీ చేసి, కల్తీ పదార్థాల వాడకంపై అవగాహన కల్పించారు. ఆహార పరిరక్షణ ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి హానికలిగె ప్రమాదం ఉన్నదని అధికారులు హెచ్చరించారు. దీర్ఘకాలిక వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీయవచ్చని ప్రజలకు వివరించారు. పాలను మిల్కోస్కాన్ పరికరంతో పరీక్షించగా, కొన్ని నమూనాలు సబ్‌స్టాండర్డ్‌గా (నాణ్యత ప్రమాణాల లోపంగా) ఉన్నట్లు తేలింది. వాటిని వెంటనే వినియోగం నుండి తొలగించి ధ్వంసం చేయించడంతో పాటు, బాధ్యులకు సూచనలు మరియు నోటీసులు అందించారు. జిల్లా ఆహార పరిరక్షణ విభాగం, కల్తీ ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉండటంతో, వ్యాపారులు నిబంధనలు పాటించాలని అవగాహనా కల్పించారు. ప్రజలు కూడా అనుమానాస్పదమైన ఆహార ఉత్పత్తులపై జిల్లా ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆహార పరిరక్షణను బలోపేతం చేయడం కోసం జిల్లాలో ఈ తరహా డ్రైవ్‌లు కొనసాగుతాయని యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి తెలిపారు. ఈ తనిఖీలలో ఎన్. శివ శంకర్ రెడ్డి - ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, ఎం. వెంకటపతి - ల్యాబ్ టెక్నీషియన్, రమేష్ - శాంపుల్ అసిస్టెంట్, ఏ. మహేశ్ - డ్రైవర్ కంసాయసిబ్బంది పాల్గొన్నారు.


కె వి పి ఎస్ జిల్లా స్థాయి

## శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



**నల్లగొండ , జూన్ 18 (వార్తా వేదిక సూర్య )** : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతులుజూన్ 22,23తేదీలలో కట్టంగూరు మండల కేంద్రం లో జయప్రదం చేయాలని kvps జిల్లా ప్రదాన కార్యదర్శి పాలడుగు నాగార్జున కోరారు. రోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశం కొండేటి శ్రీను జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన ఆన్లైన్ లో ఈరోజు జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం ఉన్నాట్ట లేనట్టా అని ప్రశ్నించ్చారు. రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఓనాగురిదేమి లేదని అన్నారు. సంక్షేమ పథకలు జడే లేదన్నారు. ఎన్నో ఆశలతో దళిత యువకులు ఎదురు చూశారని ఏ ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్ పేరున గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు.నాణ్యమైన విద్యా వైద్యం అందరికి ఉచితంగా అందిచలని కోరారు. జిల్లా క్లాసులకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లతెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశరాములు,జిల్లా ఆఫీసు బేరర్స్ గాదే నరసింహ, బొల్లు రవీందర్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, దండు రవి, దేవయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆసీర్వదించిన ఎమ్మెల్యే



**దేవరకొండ జూన్ 18 ( వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజక వర్గం, చందంపేట మండలంలోని తేల్దేవర్ పల్లి గ్రామానికి చెందిన దేవరకొండ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ గారి కుమార్తె ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్స కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వారి సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతి ప్రసన్న. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" పై సమీక్ష

**నల్లగొండ , జూన్ 18 (వార్తా వేదిక సూర్య )**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు,ఎమ్.ఎల్. హెచ్. పి. లకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ, వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించారు. ఇందులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు అవసరం ఉన్నవాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా, శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని మూడు నెలల లోపే గుర్తించి వారికి సరియైన సేవలు, సూచనలు చేయాలని సూచించారు. సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు. ఈ నెలాఖరులోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవోర పి.ఎచ్.సి. లలో మంచిగా సేవలందించినందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ, ప్రతి సబ్ సెంటర్లో, ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు యోగ డే నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం వహించేటట్టు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ రవి , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కృష్ణ కుమారి మరియు డాక్టర్ తిరుపతి రావు, విష్ణు డిపిఓ వైద్యాధికారులు సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శరీరం,మనసు క్రోడీకరించడమే యోగ

**ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డాక్టర్ తయ్యాబా కౌసర్**




**నల్లగొండ , జూన్ 18 (వార్తా వేదిక సూర్య )** : శరీరం మనసు క్రోడీకరించడమే యోగ అని ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డాక్టర్ తయ్యాబా కౌసర్ అన్నారు. బుధవారం ఎస్ఎల్బీసీ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమనికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో ప్రతిరోజు ఒక గంట ఆరోగ్యానికి కేటాయించాలని, అందుకోసం యోగ ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆహార నియమాలు శారీరిక వ్యాయామం ద్వారా రోగాల భారీ నుండి దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగ గురుజీలు కె. భజరంగ్ ప్రసాద్, సింగం ప్రవీణ్, వైష్ణవి, కోమల యోగ శిక్షణను ఇచ్చారు కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ వేణుగోపాల్, , టీచర్లు కృష్ణ సంజయ్, వరలక్ష్మి జ్యోతి పద్మ,నిశాత్, స్టాఫ్ నర్స్ రాము తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల

## నిర్మాణాలకు శంకుస్థాపన

**మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**



**దేవరకొండ జూన్ 18 ( వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండలం ఆంగోతు తండాలో బుధవారం దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఇళ్ల నిర్మాణాల పనులు ప్రారంభించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ఆలస్యం వహించకుండా వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రామావత్ జగన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుక్య నాయక్,కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యేకుల సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చెప్పిన అంశాలను వక్రీకరించారు

**- మాజీ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్, వార్తా వేదిక సూర్య :** అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అప్పటి సీఎం కేసీఆర్ చెప్పిన వాటిని దురుద్దేశపూర్వకంగా వక్రీకరించారని మాజీ మంత్రి టి.హరీశ్ రావు ఆరోపించారు. రాజకీయ లబ్ది పొందాలనే వక్ర బుద్దే తప్ప, తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడాలనే తపన లేదని ఆయన విమర్శించారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లోని అజెండా 5లోని అంశాలు దాచి పెట్టి, అజెండా నం.1 అంశాలను మాత్రమే ప్రస్తావించారన్నారు. గోదావరి-కృష్ణ నదుల అనుసంధానం ప్రాజెక్టుల విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకు పోకూడదని, ఒకవేళ వెళ్తే అందుకు తెలంగాణ అంగీకరించదు." అని కేసీఆర్ అజెండా 5లో స్పష్టంగా పేర్కొన్నారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను హరీశ్ రావు బుధవారం ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ విషయాన్ని కావాలని దాచిపెట్టి, స్వార్థపూరిత రాజకీయ లక్ష్యాల కోసం అసత్యాలను ప్రజల ముందు ఉంచారన్నారు.